తేదీ: 21.03.2022

# పెగాసస్ పై స్వల్ప కాలిక చర్చకు సంబంధించిన వివరణ

రాష్ట్రంలోని పౌరులందరూ వ్యక్తిగత స్వేచ్ఛకు, ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్‌కు, ఐటి యాక్ట్‌కు భంగం కల్గిస్తూ.. తెలుగుదేశం ప్రభుత్వం పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేసిన విషయం మీద ఈ గౌరవ సభ చర్చించాల్సిన అవసరం ఉంది. ఈ విషయం మీద దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయం, సాక్ష్యాత్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా పెగాసస్‌కు సంబంధించిన నిజానిజాలపై ఒక కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, శ్రీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా మొబైల్ ఫోన్లు, ఇతర గాడ్జెట్లను హ్యాక్ చేసి ఆ పరికరాన్ని మొత్తంగా తన ఆధీనంలోకి తీసుకొనే టెక్నాలజీ అధికారికంగానో, అనధికారికంగానో కొనుగోలు చేసిందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి గౌరవ మమతా బెనర్జీ గారి ప్రకటన ద్వారా స్పష్టం అవుతుంది.

దీని అర్థం ఈ రాష్ట్రంలోని ఏ పౌరుడి ఫోన్ సంభాషణను అయినా, వారు ఫోన్ మాట్లాడని సమయంలో కూడా వినే స్పైవేర్‌ను, వారు ఫోన్ మాట్లాడని సమయంలో కూడా వారి ఫోన్ కెమెరా ద్వారా అక్కడ ఏం జరుగుతుందో లైవ్ చూసే స్పైవేర్‌ను చంద్రబాబు ప్రభుత్వంలోని వ్యక్తులు ఉపయోగించారని అర్థం అవుతోంది.

సహజంగానే వీరి టార్గెట్ రాజకీయ నాయకులు, ప్రత్యేకించి ప్రతిపక్ష నాయకుడు, ఇతర పార్టీల నాయకులు, పారిశ్రామిక వేత్తలు, సినిమా ప్రముఖులు మొదలు భార్యాభర్తల వరకూ ఎవరైనా అయి ఉండొచ్చు.

ఇంత తీవ్ర ఆరోపణలు జాతీయ స్థాయిలో వచ్చిన నేపథ్యంలో దీనిపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

**బుగ్గన రాజేంద్రనాథ్**

ఆర్థిక & ప్రణాళిక,
శాసనసభా వ్యవహారాలు,
వాణిజ్య పన్నులు,
పరిశ్రమలు,ఐ.టి, వాణిజ్యం
సమాచార సాంకేతికత,
నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ
మౌలిక సదుపాయాలు,
పెట్టుబడుల శాఖామాత్యులు